Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, సెప్టెంబరు 26, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అగ్ని-ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం



న్యూఢిల్లీ: రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) ఆరుదైన ఘనత సాధించింది. ఇంటర్మీడియెట్ రేంజ్ అగ్ని-ప్రైమ్ క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా పరీక్షించింది. బుధవారం జరిగిన ఈ పరీక్షలో స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్(ఎస్ఎఫ్‌సీ) సైతం పాలుపంచుకుంది. అయితే, ఈ పరీక్ష ఎక్కడ చేపట్టారన్నది రక్షణ శాఖ బహిర్గతం చేయలేదు. స్థిరమైన ప్రదేశం నుంచి కాకుండా పట్టాలపై పరుగులు తీస్తున్న రైలు నుంచి మిస్సైల్‌ను పరీక్షించడం భారత క్షిపణి తయారీ రంగంలో ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు.

# తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్

**వచ్చే ఏడాది నుంచి పథకం అమలు చేస్తాం: సీఎం రేవంత్**

**తమిళనాడులో ఈ పథకం నా హృదయాన్ని తాకింది**


**కరుణానిధి స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు**

**ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ,ఎస్టీలకు 27 శాతం అమలు**

**చెన్నైలో 'విద్యలో ముందంజలో తమిళనాడు' : ముఖ్యమంత్రి రేవంత్**

హైదరాబాద్: తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు'కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు అని కొనియాడారు. కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు. 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకంగా బలమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు, తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని సీఎం అన్నారు. మద్రాస్ స్టేట్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ నాడు తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం నేడు అనుసరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ.. కామరాజ్ ప్లాన్‌ను

(మిగతా 2వ పేజీలో)






# స్థానిక పోరుకు ఎస్ఈసీ సై

**సర్వం సిద్ధం చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం**

**ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో తేదీలతో లేఖ అందిన వెంటనే షెడ్యూల్, నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు**

**ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాతే పంచాయతీలకు...**

**నేడు సీఎం రేవంత్‌తో పీఆర్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ డైరెక్టర్ భేటీ అయ్యే అవకాశం**

**ప్రత్యేక జీవో జారీపై స్పష్టత వచ్చే అవకాశం**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికల తేదీల నిర్వహణపై లేఖ అందిన వెనువెంటనే ఎన్నికల షెడ్యూల్‌తోపాటు నోటిఫికేషన్ జారీకి రెడీగా ఉంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నందున తమకు రాజకీయంగా ఉపయోగపడే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందుగా జరపాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అందుకే ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, 18 నుంచి 21 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేసేందుకు ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తున్నట్టు

(మిగతా 2వ పేజీలో)



# పార్టీ నేతలతో కేసీఆర్ కీలక భేటీ

**జూబ్లీహిల్స్ ఎన్నిక, స్థానిక పోరుపై దిశానిర్దేశం**

**జిల్లా నేతలతో కేటీఆర్,హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్**

**బతుకమ్మ ద్వారా సర్కారును ఎండగట్టాలని ఆదేశం**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఎర్రవల్లి నివాసంలో గురువారం జరిగిన ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కేడర్‌తో జరుగుతున్న సమావేశాల వివరాలను కేటీఆర్ వివరించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను చేరుకునేలా పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని కేసీఆర్ ఆదేశించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి రిజర్వాయర్

(మిగతా 2వ పేజీలో)

# సర్కారువారి మెట్రో

**ఎల్ అండ్ టీ నుంచి ప్రాజెక్టు తొలిదశ స్వాధీనానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**రూ. 13 వేల కోట్ల ఆ సంస్థ రుణ భారాన్ని మోసేందుకు అంగీకారం**

**మెట్రోరైల్ లిమిటెడ్‌లో ఈక్విటీ కింద రూ. 2 వేల కోట్ల చెల్లింపునకూ ఓకే**

**సీఎం రేవంత్ సమక్షంలో ఆ సంస్థ చైర్మన్‌తో భేటీలో ఏకాభిప్రాయం**

**రవాణా కార్యకలాపాల నిర్వహణ నుంచి నిష్క్రమిస్తున్నట్లు తెలిపిన ఎల్ అండ్ టీ**

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టు తొలి దశను ఎల్ అండ్ టీ గ్రూప్ నుంచి స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎల్ అండ్ టీకి ఉన్న రూ. 13 వేల కోట్ల రుణ భారాన్ని మోసేందుకు ముందుకొచ్చింది. అలాగే ఎల్ అండ్ టీ మెట్రోరైల్ హైదరాబాద్ లిమిటెడ్‌లో ఆ సంస్థకు ఉన్న ఈక్విటీలో రూ. 2 వేల కోట్లను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద చెల్లించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఎల్ అండ్ టీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి. సుబ్రమణ్యన్ మధ్య జరిగిన కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో 2024 నవంబర్ నుంచి ఈ విషయంలో కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెరపడింది. మెట్రో రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా

(మిగతా 2వ పేజీలో)



# ఇక గ్రూప్-2, గ్రూప్-3 నియామకాలు!




**గ్రూప్-1 తుది జాబితా ప్రకటన పూర్తి... నియామక పత్రాల జారీ వేగవంతం**

**అతి త్వరలో ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల తుది జాబితా**

**వెనువెంటనే గ్రూప్-3 అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన**

**వేగవంతంగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేసేలా టీజీపీఎస్సీ కసరత్తు**



## పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



## హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకోవడం లేదు

::: కిషన్‌రెడ్డి

వాయిస్ టుడే

శుక్రవారం,
సెప్టెంబరు 26, 2025

# తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్



తీసుకువచ్చారని, ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణలో తాము విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు పేదలకు అండగా మంచి సీఎం స్టాలిన్ ఉన్నారని ప్రశంచారు.

**స్కిల్,, స్పోర్ట్స్ వర్సిటీలు తెచ్చాం**

తెలంగాణలో యువతలో నైపుణ్యం పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ గుర్తుచేశారు. 'తెలంగాణలో ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభించాం.

ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారు. అందులోకి సంజయ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులు, కార్పొరేట్లను తీసుకున్నాం. స్పోర్ట్స్ అకాడమీని కూడా ఏర్పాటు చేస్తున్నాం. తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్స్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తాం. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ%-%తమిళనాడు తీసుకుంటాయి. మోదీ, అమిత్ షాతో అది సాధ్యం కాదు'అని సీఎం పేర్కొన్నారు.

**వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్**

అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదువుకోవాలన్న లక్ష్యంతో తెలంగాణలోని 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'గతంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవి. మేం వారంతా వేర్వేరని అనుకోవడం లేదు. అందుకే వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే చోట చదువుకుంటారు. ప్రతి స్కూల్‌ను 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నాం. 1956లో ప్రారంభించిన ఐటీఐల్లో ఇప్పటికీ అదే సిలబస్ కొనసాగిస్తున్నారు. డీజిల్ మెకానిక్, ప్లంబర్ ట్రైనింగ్ ఇస్తున్నారు. అక్కడ శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి లభించడం లేదు. అందుకే టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ( అఖీఇ) అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఇటీవలే నూతన విద్యా విధానం తీసుకువచ్చాం. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభిస్తున్నాం. తమిళనాడులో మాదిరే తెలంగాణలో కూడా అనేక ఉన్నత విద్యా సంస్థలున్నాయి. తమిళనాడు, తెలంగాణ దేశానికి రోడ్‌మ్యాప్ ఇవ్వనున్నాయి. నాలెడ్జ్ హబ్ కానున్నాయి. విద్య మాత్రమే దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నాం. విద్యను విప్లవంగా మేం భావిస్తున్నాం'అని తెలిపారు.

# స్థానిక పోరుకు ఎస్ఈసీ సై

విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత మళ్లీ వారం, పది రోజుల్లోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా కసరత్తు చేస్తోంది. శుక్రవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డితో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్‌ఆర్‌డీ డైరెక్టర్ డా.సృజన, ఇతర అధికారులు సమావేశం కానున్నట్టు అధికార వర్గాల సమాచారం. బీసీలకు విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన ప్రత్యేక జీవోలపైనే చర్చ ఉం టుందనే ప్రచారం సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి సీఎం స్పష్టత తీసుకుంటారని చెబుతున్నారు. శుక్రవారమే అటు బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణా ళిక శాఖ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో 42 శాతం, పం చాయతీరాజ్ శాఖ ద్వారా బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై ప్రత్యే క జీవోలు విడుదల అయ్యే అవకాశం ఉందని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవోతోపాటు, ఎన్నికల తేదీని తెలియజేస్తూ ప్రభుత్వం అధికారిక లేఖ అందజేసిన వెంటనే కార్యరంగంలోకి దూకేలా ఎస్ఈసీ సన్నాహాలు పూర్తి చేసినట్టు సమాచారం. సర్కార్ నుంచి సమాచారం అందిన వెంటనే ఎన్నికలు ఏర్పాట్లపై ఎస్ఈసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పీఆర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు అధికార వర్గాల సమాచారం. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి చీఫ్ సెక్రటరీ కూడా హాజరై, ఆయా శాఖల వారీగా ఎన్నికల సన్నద్ధతను సమీక్షించనున్నట్టు తెలుస్తోంది. గతంలో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు మూడు దశల్లో జరగగా...ఈసారి రెండు విడతల్లోనే పూర్తిచేసే ఆలోచనతో ఎస్ఈసీ ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్టుగా ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేసుకొని, ఎన్నికల సిబ్బంది ఎంపిక, శిక్షణ, ఎన్నికల మెటీరియల్ ప్రింట్ చేసి, మార్గదర్శకాలు, ఇతర పుస్తకాల ముద్రణ, తదితరాల తయారీ, గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు తమ వెబ్‌సైట్‌లోని టీ-పోల్‌లో సిద్ధం చేసి పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఎస్ఈసీకి ఉత్తర్వులు అందగానే ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కానుంది. రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల తేదీలు మినహా ఎన్నికల నిర్వహణకు సంబంధించి మిగతా సమస్యలేవీ లేనందున ఎస్ఈసీ సంసిద్ధంగా ఉన్నట్టుగా ఆ వర్గాలు వెల్లడించాయి.

# సర్కారువారి మెట్రో

ఎల్ అండ్ టీ యాజమాన్యం మాత్రం మెట్రో నిర్వహణ భారం, ఆర్థిక నష్టాల నేపథ్యంలో రెండో దశలో భాగం కాబోమని.. తొలి దశ నుంచి సైతం వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు గత నెలలోనే ప్రకటించింది. ఇదే విషయాన్ని సీఎంకు తాజా భేటీలో పునరుద్ఘాటించింది. 'మెట్రో'ను నడిపించడం తమ వల్ల కాదని.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టే రెండో దశలోని 2ఏ, 2 బీ ప్రాజెక్టులో భాగస్వామిగా చేరడం సాధ్యం కాదని ఎల్ అండ్ టీ సీఎండీ ఎస్.వి. సుబ్రమణ్యన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టం చేశారు. అయితే కనీసం మొదటి దశ, రెండో దశ మధ్య ఆపరేషనల్ ఇంటిగ్రేషన్, రెవెన్యూ, కాస్ట్ షేరింగ్ కోసం స్పష్టమైన ఒప్పందమైనా కుదుర్చుకోవాలని సీఎం కోరినప్పటికీ అందుకు ఎల్ అండ్ టీ సీఎండీ ససేమిరా అన్నారు. తాము పూర్తిగా రవాణా కార్యకలాపాల నిర్వహణ రంగం నుంచి బయటకు రావాలని నిర్ణయించుకున్నందున కొత్త ప్రాజెక్టులు, ఒప్పందాలు చేసుకోవట్లేదని ఎస్.వి. సుబ్రమణ్యన్ తేల్చిచెప్పారు. తమ సంస్థకు ఉన్న అప్పులు, ఈక్విటీ చెల్లిస్తే తొలిదశ ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగించేందుకు సిద్ధమని ప్రతిపాదించారు. 2022 జూన్ 7న కుదుర్చుకున్న అదనపు రాయితీ ఒప్పందం ప్రకారం రూ. 3 వేల కోట్లు వడ్డీరహిత రుణంగా ప్రభుత్వం ఇస్తామన్న మొత్తంలో ఇంకా రూ. 2,100 కోట్లు అందాల్సి ఉందన్నారు. అలాగే రూ. 5,900 కోట్ల ఈక్విటీ విలువ కింద చెల్లించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మెట్రో తొలిదశ ప్రాజెక్టును పూర్తిగా తీసుకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా బదలాయింపు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును ఆదేశించారు. ఈ సమావేశంలో పట్టణ రవాణా సలహాదారు ఎన్వీఎస్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎంఏ అండ్ యూడీ కార్యదర్శి కె. ఇలంబరితి, హెచ్ఎంఆర్ఎల్ ప్రిన్సిపల్ కార్యదర్శి సర్ఫరాజ్ అహ్మద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, సీఎంవో కార్యదర్శి కె. మాణిక్యరాజ్, ఎల్‌టీఎంఆర్‌హెచ్ఎల్ ఎండీ అండ్ సీఈవో కె.వి.బి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎల్ అండ్ టీ మెట్రో రైల్ తాజా వార్షిక నివేదిక ప్రకారం సంస్థకు కార్యకలాపాలు, ఇతర మార్గాల ద్వారా 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,108.54 కోట్ల ఆదాయం సమకూరింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన రూ. 1,399.31 కోట్ల ఆదాయం కంటే 21 శాతం తక్కువ. అలాగే 2024%-%25లో పన్నుల చెల్లింపునకు ముందు రూ. 625.88 కోట్ల నష్టం నమోదవగా అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ నష్టం రూ. 555.04 కోట్లుగా నమోదైంది. మెట్రో రైల్ తొలి దశ ప్రాజెక్టు కోసం ఎల్ అండ్ టీ 2010 సెప్టెంబర్‌లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వంతో రాయితీ ఒప్పందం కుదుర్చుకొని 2011 మార్చిలో ప్రాజెక్టు ఫైనాన్షియల్ క్లోజర్‌ను పూర్తిచేసింది. తొలి దశ ప్రాజెక్టుకు ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని 10 బ్యాంకుల కన్సార్షియం రుణం మంజూరు చేసింది. అయితే ప్రాజెక్టులో జాప్యంతో వ్యయ భారం పెరగడంతో తమకు రూ. 3,756 కోట్లను తిరిగి చెల్లించాలని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ 2017 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అయితే 2020 ఫిబ్రవరిలో మెట్రో తొలి దశ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే నాటికి ఎల్ అండ్ టీ మెట్రో రైల్‌పై ఆర్థిక భారం రూ. 5 వేల కోట్లకు పెరిగింది. హైదరాబాద్‌లో మెట్రో రైల్ పొడవు పరంగా దేశంలో 2014లో రెండవ స్థానంలో ఉండగా ప్రస్తుతం 9వ స్థానానికి పడిపోయింది. పలు నగరాలు మెట్రోను విస్తరించినా హైదరాబాద్‌లో మాత్రం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న రవాణా డిమాండ్‌ను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఫేజ్ 2ఏ, 2బీ విస్తరణ కింద 8 లైన్లకు సంబంధించిన 163 కి.మీ. పొడవైన మెట్రో నెట్‌వర్క్‌ను ప్రతిపాదించడం తెలిసిందే.

# ఇక గ్రూప్-2, గ్రూప్-3 నియామకాలు!

గ్రూప్-1 తుది జాబితా ప్రకటన పూర్తి... నియామక పత్రాల జారీ వేగవంతం వెనువెంటనే గ్రూప్-3 ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

**వేగవంతంగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేసేలా టీజీపీఎస్సీ కసరత్తు**

హైదరాబాద్: గ్రూప్-1 ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల తుది జాబితా విడుదల కావడం.. ఒకట్రెండు రోజుల్లో నియామక పత్రాలు జారీ చేయనున్న నేప థ్యంలో గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగ నియామకాల ప్రక్రియకు కూడా ముందడుగు పడ నట్టయ్యింది. ఉద్యోగ నియామకాల్లో అవరోహణ విధానాన్ని అనుసరించాలనే ఉద్దేశంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ముందుగా గ్రూప్-1 ఉద్యోగ నియా మకాలు పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే గ్రూప్-2, అనంతరం గ్రూప్-3 ఉద్యోగ నియామకాలు చేపట్టాలని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలు విడుదల చేసినా, నియామకాలు చేపట్టలేదు. తాజాగా గ్రూప్-1 నియామకాలకు న్యాయపరమైన చిక్కులు దాదాపు వైదొలగడంతో అర్హుల తుదిజాబితా కమిషన్ విడుదల చేసింది. మొత్తం 563 ఖాళీలకు గాను 562 ఉద్యోగాలు భర్తీ కాగా.. ఒక పోస్టును హైకోర్టు ఆదేశాలతో విత్‌హెల్డ్‌లో పెట్టారు. పోస్టు కోడ్‌ల వారీగా గ్రూప్-1 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల జాబితాను బుధవారం అర్ధరాత్రి విడుదల చేయగా.. దసరా పండుగలోపు ఆయా అభ్యర్థులకు నియామక పత్రాలను సైతం అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ప్రాథమిక జాబితాను ఇప్పటికే ప్రకటించిన టీజీపీఎస్సీ, అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కూడా దాదాపు పూర్తి చేసింది. వివిధ కేటగిరీల్లో అభ్యర్థుల కొర తను సైతం అధిగమించేందుకు అర్హులైన మెరిట్ అభ్యర్థులను తిరిగి విడుదల చేస్తూ వారి ధ్రువపత్రాలను సైతం పరిశీలించింది. పరిశీలన ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో వాటిని విశ్లేషించుకున్న తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించి తుది అర్హుల జాబితాను విడుదల చేయనుంది. అతి త్వరలో తుది జాబితా విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ వర్గాలు చెబుతున్నాయి. ' ఆ తర్వాత గ్రూప్-3 కేటగిరీలోని 1,388 ఖాళీలకు సంబంధించి అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారం భించనుంది. గ్రూప్-3 కేటగిరీలోని ఉద్యోగాలకు ప్రాథమికంగా అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను టీజీపీఎస్సీ ఆర్నెల్ల క్రితమే విడుదల చేసింది. అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తేదీలు సైతం ప్రకటించగా.. గ్రూప్-1 ఫలితాలపై హైకోర్టులో కేసు నమోదు కావడంతో పరిశీలన ప్రక్రియకు బ్రేక్ వేసింది. ప్రస్తుతం గ్రూప్-1 అంశం కొలిక్కి రావడంతో గ్రూప్-3 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు సైతం టీజీపీ ఎస్సీ అతి త్వరలో తేదీలను ప్రకటించనుంది. రెండు వారాల పాటు పరిశీలన నిర్వహి ంచాల్సి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అవసరమైతే కొంత సమయం తీసుకొని వేగవంతంగా పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తారని తెలుస్తోంది. వచ్చే నెలాఖరుకల్లా గ్రూప్-3 తుది జాబితా సైతం వెలువడే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.

# పార్టీ నేతలతో కేసీఆర్ కీలక భేటీ

ఎత్తు పెంపుతో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగే నష్టం గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. బనకచర్ల లింకు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభు త్వం అనుసరిస్తున్న వైఖరితో రాష్ట్రానికి జరిగే నష్టంపై బీఆర్ఎస్ పోరాడక తప్పదని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై సీబీఐ ప్రాథమిక సమాచార సేకరణ ప్రారంభించిందనే వార్తల నేపథ్యంలో పీసీ ఘోష్ కమిషన్ ఎదుట వాదన వినిపించిన తరహాలోనే ముందుకు వెళ్లాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. రేపోమాపో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనే వార్తల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు గురువారం పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎరువుల కొరత మొదలుకుని బతుకమ్మ పండుగ ఏర్పాట్ల వరకు ప్రభుత్వం అన్ని అంశాల్లోనూ విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. స్థానిక ఎన్నికలను సవాల్‌గా తీసుకుని ప్రజల్లోకి వెళ్లాలని, ఊరూరా పార్టీ ఆధ్వ ర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించాలని కేటీఆర్ ఆదేశించారు.

# పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!

హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కెటిఆర్ అరెస్ట్ తప్పదని, పండుగ తర్వాత అరెస్టు ఉండే అవకాశం ఉందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో గురువారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ చేసి కెసిఆర్, కెటిఆర్‌లు ఎన్నికల్లో గెలిచారని ఆయన విమర్శించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయం ఏఐసిసి పరిధిలో ఉందని సరైన సమయంలో సరైన నిర్ణయం అధిష్టానం తీసుకుంటుందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని పిసిసి అధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల ఎంపిక గురించి సర్వేలు చేస్తున్నామని, సర్వేలో ఎవరు ముందుంటే వారికే సీటు ఇస్తామని ఆయన అన్నారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. సిఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్, బొంతు రాంమ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్ తో సహా పలువురు టికెట్ ఆశిస్తున్నారని, జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఆయన తెలిపారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని ఆయన అన్నారు. డిసిసిల అంశంపై సమావేశంపై రాహుల్ గాంధీతో మీటింగ్ ఉంటుందని, ఈ సమావేశానికి ఏఐసిసి కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని ఆయన చెప్పారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని పిసిసి అధ్యక్షుడు వెల్లడించారు.

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై చట్టబద్ధంగా పోతున్నాం**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై చట్టబద్ధంగా పోతున్నామని, చాలామంది ఫోన్లు ట్యాపింగ్ చేశారని, వాళ్లు ఓడిపోతారని తెలిసి రెండు రోజుల ముందు అన్ని ఆధారాలు ధ్వంసం చేశారని పిసిసి అధ్యక్షుడు ఆరోపించారు. ఎన్నికలకు ముందు 14 రోజుల ఫోన్ ట్యాపింగ్ రికార్డు మాత్రమే తమ దగ్గర ఉందని ఆయన అన్నారు. వాళ్ల గవర్నమెంట్ పడిపోయాక టెలికాం సంస్థలు ఫోన్ రికార్డింగ్ వివరాలను ప్రభుత్వానికి ఇచ్చారని, అలా వాళ్లు దొరికి పోయారని పిసిసి అధ్యక్షుడు ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు అని, అందరి వాయిస్ లను రికార్డు చేశారని, తనది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసిందని ఆయన తెలిపారు. తాను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది, జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికిందని పిసిసి అధ్యక్షుడు తెలిపారు.

**రెండు రోజుల్లో బిసి రిజర్వేషన్ల జిఓ**

బిసి రిజర్వేషన్ల జిఓ రెండు రోజుల్లో వస్తుందని, బిసి రిజర్వేషన్ల అంశంపై మరోసారి ముఖ్యమంత్రి మీటింగ్ పెట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఏడాది కాలంలో ఎంతో పని చేశామని ఆయన తెలిపారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖీ కార్యక్రమం బాగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో సిబిఐ విచారణ విషయంలో బిజెపికి చిత్త శుద్ధి లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అన్ని అవినీతి ప్రాజెక్టులపై సిబిఐ విచారణ జరిపితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. 48 గంటల్లో విచారణ చేస్తామని కిషన్ రెడ్డి అన్నారని, ఇప్పటివరకు దాని గురించి ఆయన మాట్లాడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన

**సిబిఐ విచారణ జరపాలి**

రేవంత్ రెడ్డిది రెడ్డి సామాజికవర్గం అయినప్పటికీ బిసిల కొరకు గొప్ప నిర్ణయం తీసుకున్నారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. రేవంత్ రెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా, సిఎంగా చూశానని ఆయనలో మార్పు ఏమీ లేదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సిఎంగా ఉంటారని ఆయన తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల గెలుపులో రేవంత్ రెడ్డి పాత్ర ఉందని, బిసి రిజర్వేషన్లపై బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బిసి బిల్లుకు కేంద్ర ఆమోదం తెలపవచ్చని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సిబిఐ విచారణ జరిపితే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకోవడం లేదు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్ర ప్రభుత్వం ఆపడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కిషన్‌రెడ్డి కలిశారు. తెలంగాణలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల అభివృద్ధి గురించి చర్చించారు. రాష్ట్రంలో రోడ్డు మార్గాల కనెక్టివిటీని మెరుగుపరచడం, ప్రాజెక్టుల విస్తరణపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అత్యంత వేగవంతంగా సమర్థవంతంగా పురోగతి సాధిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2015 వరకు రాష్ట్రంలో 2500 కిలో మీటర్ల జాతీయ రహదారులు ఉండేవని, ఈ పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం డబుల్ అయిందని చెప్పారు. సుమారు 5 వేల కిలోమీటర్లకు పైగా ఇప్పటికే పూర్తి అయిందని అన్నారు. హైదరాబాద్- శ్రీశైలం మార్గంలో నాలుగు లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**హైదరాబాద్ మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం**

హైదరాబాద్ మెట్రో రైలు ఇప్పటికే నష్టాల్లో నడుస్తోందని, అయితే మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారమైనందున వారే తేల్చుకోవాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రోకు అన్ని రకాలుగా కేంద్ర సహకారం ఉంటుందని అన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో ప్రోయాక్టివ్ వ్యవహరించామని చెప్పారు.

# దసరా సెలవులకు సొంతూరికి వెళ్తున్నారా?
# పోలీసులు సూచిస్తున్న జాగ్రత్తలు పాటించండి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రజలు పట్టణాల నుంచి తమ సొంత ఊర్లకు బయలుదేరుతున్నారు. ఇలాంటి సమయాల కోసమే దొంగల ముఠాలు వినూత్న పద్ధతుల్లో చోరీలకు పాల్పడేందుకు ఎంతో కాలంగా ప్రణాళికలు రచించుకుని సిద్ధంగా ఉంటారు. అయితే, ఈ దొంగల ముఠాల ప్రణాళికలను భగ్నం చేయడానికి మన తెలంగాణ పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, దొంగతనాలు జరగకుండా తెలంగాణ పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేస్తూనే ఉంటారు. అయినప్పటికీ, అక్కడక్కడ కొన్ని ఇళ్లలో చోరీలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పోలీసుల విచారణ అనంతరం, యజమానుల నిర్లక్ష్యమే దొంగతనాలకు ప్రధాన కారణమని తెలుస్తోంది. పోలీసుల మీదే పూర్తిగా ఆధార పడకుండా, ప్రజలు కూడా దొంగతనాలను నియంత్రించ డానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసులకు సహకరించాలని వారు నిత్యం హెచ్చరిస్తూ ఉంటారు.

ఈ నేపథ్యంలో దసరా సెలవులకు సొంత గ్రామాలకు, పుణ్యక్షేత్రాలకు, విహారయాత్రలకు లేదా దూర ప్రాంతాలకు



వెళ్లే వారి కోసం మియాపూర్ సీఐ శివప్రసాద్, డీఐ రమేష్ నాయుడు వారి సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లు చోరీలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి కాలనీ నివాసితులకు వారు అవగాహన కల్పిస్తున్నారు.

**పోలీసులకు సహకరించండి, ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించండి..**

**– మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్**

సెలవుల్లో ఇంటికి తాళం వేసి ఊరికి లేదా దూర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు లేదా పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా సమాచారం అందించాలి.



ఇంటికి సీసీ కెమెరాలు, తలుపులకి సెంట్రల్ లాక్, సెక్యూరిటీ అలారం వంటి వాటిని ఏర్పాటు చేసుకోవాలి.

నమ్మకమైన సెక్యూరిటీ ఏజెన్సీల ద్వారా మాత్రమే సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.

బంగారం, వెండి, నగదు ఇంట్లో ఉంచకుండా, బ్యాంక్ లాకర్లలో లేదా నమ్మకస్తుల వద్ద భద్రపర్చుకోవడం ఉత్తమం.

బీరువా తాళం చెవులను ఇంట్లో ఉంచకూడదు.

ఇంటికి తాళం వేసినట్లు కనిపించకుండా కిటికీలకు కర్టెన్లు వేయండి.

ఇంటి లోపల, బయట మోషన్ సెన్సార్ లైట్లను ఉపయోగించండి.

ఇంట్లో లేని సమయంలో మిల్క్ ప్యాకెట్స్, న్యూస్ పేపర్స్ వేయవద్దని చెప్పాలి.

సోషల్ మీడియాలో మీరు వెళ్లే ప్రాంతం, విహారయాత్రకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవద్దు.

చుట్టుప్రక్కల వారికి పరిసరాలను గమనిస్తూ ఉండమని కోరాలి.

మీ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానంగా వ్యవహరించినా, అపరిచితులను గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.



## క్రీడాకారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### దక్షిణాది క్రీడా పోటీలకు హాజరవుతున్న క్రీడాకారులకు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం

పటాన్చెరు : ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని.. నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫాతిమా, కీర్తన, ఆకాంక్ష, లావణ్య, స్మితిక విద్యార్థులు ఇటీవల జరిగిన ఖేలో ఇండియా ఉషూ రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు, వెండి పతకాలతో సాధించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించడంతోపాటు.. 70 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. మండల కేంద్రాల్లో అన్ని వసతులతో స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు విజేత కుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, పరమేష్ యాదవ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ సాయి త్రిశూల్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ముత్తంగి లో హెూటల్ సాయి త్రిశూల్ రెస్టారెంట్ ను ప్రారంభించిన పటాన్చెరు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వాగతం సుమాంజలి తెలియజేస్తూ ఘనంగా సన్మానించిన సాయి త్రిశూల్ డెవలపర్స్ రెస్టారెంట్స్ అధినేత సునీల్ కుమార్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యత మైన భోజనం మరియు వెజిటేరియన్ మరియు నాన్ వెజిటేరియన్ టిఫిన్స్ చాయి మరియు వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్ మా సాయి త్రిశూల్ రెస్టారెంట్లో ప్రజలకు మంచి క్వాలిటీతో ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉండే సాధారణమైన ధరలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఐ వినాయక రెడ్డి శ్రీసాయి త్రిశూల్ గ్రూప్ ఆఫ్ డెవలపర్స్ రెస్టారెంట్స్ అధినేత సునీల్ కుమార్ రెడ్డి మరియు ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్ ఇస్నాపూర్ సర్పంచ్ గడ్డం శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ముత్తంగి మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి, నాయకులు నరసింహ గౌడ్, మీరాజ్ ఖాన్, రవి,సుధాకర్, మాజీ వార్డు సభ్యులు, వివిధ గ్రామాల పుర ప్రముఖులు,నాయకులు, యువకులు, శ్రీ సాయి త్రిశూల్ సేవా సమితి నాయకులు, సాయి తేజ కాలనీవాసులు, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కానికి కృషి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.




## అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలలో సత్తా చాటిన గీతం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి స్మారక అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలు (ఇంటర్ క్యాంపస్ టోర్నమెంట్), ప్రతిభావంతుల ఎంపికలో గీతం హైదరాబాదు ప్రాంగణ విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు.. మూడు ప్రాంగణాల ప్రతిభావంతులైన విద్యార్థి అథ్లెట్లను ఈ పోటీలు ఒకచోటకు చేర్చాయి. గీతం హైదరాబాదు జట్లు అథ్లెటిక్స్, టీమ్ గేమ్ లతో పాటు రాకెట్ క్రీడలలో కూడా పతకాలు సాధించడం ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అథ్లెటిక్స్ లో వంద, రెండు వందలు, 1500 మీటర్ల పరుగు పోటీలు, షాట్ పుట్, పురుషులు–మహిళల 4x100 మీటర్ల రిలేలలో పతకాలు సాధించారు. జట్టుగా పోటీపడే క్రీడలలో, హైదరాబాదు పురుషుల జట్లు క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, మహిళల జట్టు వాలీబాల్ లో రజత పతకాలు సాధించాయి. కబడ్డీలో పురుషులు స్వర్ణం, మహిళలు రజతం సాధించారు. ఇక మహిళల పికిల్ బాల్, బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణం గెలుచుకోగా, పురుషుల పికిల్ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ లలో బలమైన పోడియం ఫినిషింగ్ లతో రజతం సాధించారు. అంతేగా, గీతం హైదరాబాదు ప్రాంగణం నుంచి 33 మంది విద్యార్థులు దక్షిణ భారత ప్రాంతీయ (సౌత్ జోన్) పోటీలలో గీతం వర్సిటీకి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు.



## సీవీ ఆనంద్‌కు బజరంగ్ సేన సత్కారం

హైదరాబాద్,సెప్టెంబర్ 25: బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో ప్రతినిధి బృందం హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ ఐపిఎస్ ను కలిసి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మతపరమైన ఊరేగింపులను శాంతియుతంగా నిర్వహించినందుకు కమీషనర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలను కాపాడటంలో అవిశ్రాంతం పోలీసులు చేసిన కృషి పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఠాకూర్ వికాస్ సింగ్, మనోజ్ మొగల్గిద్ది, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బహదురుపల్లి ఎస్సీ బస్తిలో అంబెడ్కర్ భవనానికి మరమత్తులు

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి ఎస్సి బస్తిలో అంబెడ్కర్ భవనం శిథిలమైన సందర్భంగా కిందటి వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎస్సి కాలనీ లోని భవనాన్ని సందర్శించి సదురు అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో మరమత్తులు చేయాలనీ తెలిపారు అనంతరం బస్తిలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాలనీ వాసులు హన్మంతన్నకు విన్నపించగా సానుకూలంగా స్పందించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుద్దు నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ కొమ్ము బిక్షపతి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం, శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కృష్ణమూర్తి రంగారావు, వేణు ,14 వ వార్డు అధ్యక్షులు దుద్దు రాహుల్, కొమ్ము శ్రీరాములు, బైండ్ల ఈశ్వర్, బండ శ్రీనివాస్, బండ వెంకటయ్య, దుద్దు ప్రభు కుమార్, దుద్దు కిషన్ పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 120 గజాల కాలనీ దుల్లపల్లిలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్లి ద్వారా రోడ్డు కొరకు రూ.12,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , పాక్స్ చైర్మన్ గారిశే రాజు , పాక్స్ డైరెక్టర్ దప్పు నరేంద్ర ,ప్రసాద్, నాగరాజ్ యాదవ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ లో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వాళ్ళ వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గుర్రై ప్రజలు తీవ్రయిబ్బందులు పడుతున్నారని లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం అందజేస్తూ ఆపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్ మరియు పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు..

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిగిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి.. సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాటు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.



## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

### నివాళులర్పించిన కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని శ్రీరామ్ నగర్ ఏ పోచమ్మ గుడి నందు రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపు శ్రీరామ్ నగర్ ఏ పోచమ్మ గుడి నందు రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి గుర్తుగా వారిని స్మరించుకుంటూ మొక్కలు నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి విచ్చేశారు వారు మాట్లాడుతూ లిదీన్ దయాల్ ఉపాధ్యాయ ఉత్తరప్రదేశ్లోని మధుర దగ్గర చంద్ర బాన్ అనే గ్రామంలో 1916 సెప్టెంబర్25న జన్మించారు. 1937లో మొదటి కొద్ది మంది స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రదేశిక స్థాయికి ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ అధ్యక్షుడిగా భారతీయ జన్ సంఘ్ హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత , జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్ , ఓబిసి మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాసరావు , డివిజన్ ఓ బి సి మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు శారద, నరేష్ గౌడ్, వీరాచారి, బండారి శ్రీధర్ , శివానంద్ , యువ మోర్చా నాయకులు, యేసలా నవీన్ , మంజునాథ్, శ్యామల సతీష్ , లక్ష్మణ్ గౌడ్ , సింగారం మల్లేష్ ,గొండ సంతోష్ పాల్గొనడం జరిగింది.



## ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఆవరణలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, సాని టీజర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, రాజ్ కుమార్ మున్సిపల్ అధికారులు సిబ్బంది పరిశుద్ధ కార్మికులతో కలిసి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతహి సేవలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏక్ గంట పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ కిషన్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, రాజ్ కుమార్, మున్సిపల్ అధికారులు మరియ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల పట్ల వివక్షత చూపించకూడదు

**మహిళలను భాగస్వామ్యం చేస్తేనే దేశం పురోగతి..**

**మహిళలపై హింసను వ్యతిరేకించాలి..**

**సిఐటియు బతుకమ్మ సంబరాలలో వక్తలు..**

**ఇష్టా కాలేజీ ప్రిన్సిపాల్ తులసి, CITU నేత కే రాజయ్య..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరులో CITU ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇష్టా కాలేజ్ ప్రిన్సిపల్ తులసి మరియు CITU నేత కే రాజయ్య, రజిత, నర్సింగ్ కాలేజ్ లెక్చరర్ రత్నకుమారి తదితరులు హాజరై మాట్లాడారు.. వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషుల సమానత్వం సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు, మహిళల పట్ల వివక్షత కూడదని, మహిళలపై చిన్న చూపు చూయించకూడదని వారు అన్నారు, మహిళల మీద రోజు రోజుకు హింస పెరుగుతుందని, దీనిని ప్రభుత్వాలు అరికట్టాలని వారు అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, ఈ శాతం ఇంకా బాగా పెరగాలని ఆశించారు. మహిళల అభివృద్ధికి పాలకులు సహకరించాలని అన్నారు, మహిళల పట్ల వివక్షత భావన పోవాలని, స్త్రీ పురుషులు సమానం అనే భావన తేవాలని, ఈ భావన పాలకులే కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, హైమావతి, దుర్గ, వీరమని, పద్మ తదితరులు పాల్గొన్నారు..

## పునరావాస కేంద్రంలో ముగ్గురు డ్రగ్స్ బాధితుల మధ్య గొడవ

**ఓ వ్యక్తిని దారుణంగా కొట్టి చంపిన మరో ఇద్దరు..**

**మియాపూర్‌లోని రఫా రీహాబిలిటేషన్ సెంటర్‌లో ఘటన**

శేరిలింగంపల్లి, (వాయిస్ టుడే): మియాపూర్‌లోని రఫా రీహాబిలిటేషన్ సెంటర్ లో దారుణం జరిగింది. ముగ్గురు డ్రగ్స్ బాధితుల మధ్య జరిగిన గొడవలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మియాపూర్ పీ యస్ పరిధిలో జరిగింది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం .. ఏపీలోని పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన సందీప్ (38) డ్రగ్స్‌కు అలవాటు పడి 8 నెలలుగా నాగర్జున ఎన్ క్లేవ్ లోని రఫా రీహాబిలిటేషన్ సెంటర్ చికిత్స పొందుతున్నాడు. అదే సెంటర్‌లోనే మూడు నెలలుగా నల్గొండకు చెందిన ఆదిల్, బార్కాస్‌కు చెందిన సులేమాన్‌లు రఫా పునరావాస కేంద్రంలోనే చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ముగ్గురి మధ్య గొడవ జరగడంతో సందీప్‌పై ఆదిల్, సులేమాన్ లు కర్రతో విపరీతంగా కొట్టి నెయిల్ కట్టర్ తో తల మొఖం పై ఇష్టారీతిన పొడిచి గాయం చేశారు. దీంతో సందీప్ అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. దీంతో అక్కడి సిబ్బంది వెంటనే దగ్గరలోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి చనిపోయినట్లు ధృవీకరించారు. రీహాబిలిటేషన్ కేంద్రం నిర్వాహకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.



## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

హైదరాబాద్: సెప్టెంబర్ 25:( వాయిస్ టూ డే) తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, జస్టిస్ చంద్ర కుమార్ లు హాజరై మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ న్యాయ వాదులకు ప్రతి నెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదులందరికి హెల్త్ ఇన్సెరెన్స్ కార్డులను అందజేయాలని కోరాడు. 41 సిరిసిని 35 (3) బిఎన్ఎస్ఎవ్ అన్హెండ్ చేయాలని అన్నారు. రాజస్థాన్ కర్ణాటక రాష్ట్రాలలో అమలు చేస్తున్న విదంగా తెలంగాణలో కూడా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్టేషన్ బెయిల్ ఇచ్చే అధికారం న్యాయస్థానాలకు ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. జూనియర్ న్యాయవాదులు చట్టాలపై మరింత అవగాహన పెంచుకొని కోర్టులలో సామాన్యులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. న్యాయవాదుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని మాజీ ఎంపీ విం. హనుమంతరావు హామీ ఇచ్చారు. అ తెలంగాణ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీ కృష్ణ మాట్లాడుతూ... న్యాయవాదుల సమస్యలపై పలుమార్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ తోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టామని ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు వేముల రామకృష్ణ బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కల్లపల్లి శ్యామ్, సూర్య, సురేష్ కుమార్, మహేందర్, నరేష్, నవీన్, సత్యనారాయణ, సుధాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన వేముల అశోక్

యాదాద్రి భువనగిరి..( వాయిస్ టుడే ప్రతినిధి) :- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన వేముల అశోక్ కి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి ,కాదురీ అచ్చయ్య, చంద మహేందర్ గుప్తా ,సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్లు,నర్ల నర్సింగ్ రావు,పడమటి జగన్మోహన్ రెడ్డి,మాయాదశరథ,గూడూరు నరోత్తమ్ రెడ్డి,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ,కమిటికరి కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, మేడి కోటేష్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం,జనగాం కవిత నర్సింహ చారి,మధురి, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు , పట్టణ నాయకులు , ఉడుత భాస్కర్, కొల్లుజు శ్రవణ్, బెజ్జంకి రామకృష్ణ రెడ్డి,కొలిచెలిమి మల్లికార్జున్, రత్నాపురం శ్రీశైలం,సంతోష్,ఎరుపుల శివ,కనుకుంట్ల రమేష్, క్యాసాని శ్రీనివాస్,అశోక్,రాజు చారి,రాము,నాగరాజు,స్వామి,పృథ్వి,మనీ గౌడ్, నందు, వివిధ మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## కార్మిక బంధు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**మంబాపూర్ ఎస్వీఎస్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం..**

**యాజమాన్యంతో చర్చించి కుటుంబానికి నష్టపరిహారం అందజేత..**

పటాన్చెరు : కార్మిక నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గం లోని కార్మికులకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారు. పొట్ట కూటికోసం కుటుంబాలను విడిచిపెట్టి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో దినసరి కూలీలుగా పని చేస్తూ ప్రమాదాల్లో మృతి చెందిన వారికి నేనున్నా అంటూ వారికి భరోసా అందిస్తున్నారు..

తాజాగా గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ (21) రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కార్మికుడికి తగిన న్యాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబ సభ్యులతో పాటు ఉత్తరాది రాష్ట్రాల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మృతుడు అభిషేక్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అసంఘటితరంగ కార్మికులతో ప్రమాదకర విధులు అప్పగించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన మేరకు.. మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు అంత్యక్రియలకు లక్ష రూపాయలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది.

ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉత్తరాది సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మృతుని కుటుంబీకులకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో విధులు నిర్వర్తిస్తున్న లక్షలాదిమంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి యాజమాన్యాలు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ సింగ్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయండి..

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు



హైదరాబాద్ సెప్టెంబర్ 25 : కేంద్ర ప్రభుత్వం నూతనంగా జివిస్టి ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను బిజెపి పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియజేసే విధంగా కృషి చేస్తూ రాబోయే ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో అధికంగా వచ్చే విధంగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ రామచంద్రరావు సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు అంబర్పేట నియోజకవర్గం చెందిన నివాసి డాక్టర్ ఓ శ్రీనివాస్ రెడ్డికి గురువారం ఆయన నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న డాక్టర్ ఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న జివిస్టి స్లాబ్ లన్నింటినీ తొలగించి ప్రస్తుతం ఐదు శాతం 18% మాత్రమే కొనసాగిస్తున్నారని చెప్పారు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు అనేక ప్రయోజనాల కలుగుతాయని ఎంతో ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రధాని మోడీ చేస్తున్న కృషికి తెలంగాణ ప్రజలందరూ మద్ద తెచ్చి బిజెపికి మద్దతు ఇవ్వాలని కోరారు. డాక్టర్ రామచంద్ర రావు నాయకత్వంలో పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ తనకిచ్చిన పదవికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



ఉప్పల్ మహంకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 4 వ రోజు శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి, తో పాటు కమిటీ సభ్యులు,తదితర భక్తులు పాల్గొన్నారు. – ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక..బతుకమ్మ పండుగ

### :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి..( వాయిస్ టుడే ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లోని అన్ని శాఖ ల ఆధ్వర్యంలో గురువారం ఐదవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళా ఉద్యోగులు కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూఅదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా నియామాకానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభంకు ఎంతో రుణపడి ఉంటా..

### జిల్లా కోర్టు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా. బొల్లెపల్లి కుమార్



యాదాద్రి భువనగిరి.. (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నా నియమాకానికి అన్ని విధాలుగా సహకారం అందించిన స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఎంతో రుణపడి ఉంటానని అందుకుగాను ఆయనకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, జిల్లా కోర్టు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా. బొల్లెపల్లి కుమార్ తెలిపారు. గురువారం రోజున హైదరాబాద్ లోని శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలబోకె ఇచ్చి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాఖ ద్వారా ఇచ్చిన పదవిని ప్రజలకు సంబంధించిన సమస్యలపైన,చట్టపరంగా కోర్టులో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా,సారధిగా పనిచేయాలని సూచించారని తెలిపారు.






## 3వ రోజు ఓయూ లో నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు మహా ర్యాలీ

సికింద్రాబాద్, సెప్టెంబరు 25 (వాయిస్ టుడే ప్రతినిధి): దీర్ఘ కాలికంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మూడవరోజు ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు మహార్యాలీ చేపట్టారు. గురువారం ఓయూ ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుండి ఓయూ పరిపాలనా భవనం వరకు "మహా ర్యాలీ" కొనసాగింది. ఓయూ లో దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్న ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రదానకార్యదర్శి చేర్యాల.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు:డాక్టర్.కె. వీరేశం,యారాల.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్కూరి.శ్రీకాంత్, చంద్రశేఖర్,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాగంటి సునీత

జూబ్లీహిల్స్ 25 సెప్టెంబర్ (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్, పబ్లిక్ స్కూల్ స్ట్రీట్ లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ గారి సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ , యువ నాయకురాలు మాగంటి అక్షర ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాం

### ఎన్జీఓఎస్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు అబ్దుల్ ఖదీర్ ఖాన్, వెంకటేష్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎన్జీఓఎస్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు అబ్దుల్ ఖదీర్ ఖాన్, వెంకటేష్ లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ హాల్లో ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ ఉద్యోగ సంఘాల ఎన్నికలకు సంబంధించిన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఅబ్దుల్ ఖాదర్ ఖాన్, బీ. వెంకటేష్ ప్యానల్ కి సంబంధించిన మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్యానెల్ ప్రెసిడెంట్ అభ్యర్థులు అబ్దుల్ ఖాదర్ ఖాన్, జనరల్ సెక్రెటరీ బి వెంకటేష్ మాట్లాడుతూ.. ఓయూ ఎన్జీఓఎస్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలలో తమ ప్యానెల్ కి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. 41 హామీలతో కూడిన మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అభ్యర్థులు వైస్ ప్రెసిడెంట్ యాదగిరి, సుధీర్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ మల్లేష్, సెక్రటరీలు వసీమ్ అహ్మద్, జాటోత్ నరసింహ, సుధాకర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి

### తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులకు రక్షణ కరువైందని, వెంటనే ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ ప్రొటక్షన్ యాక్ట్ అమలు చేయాలని తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదులు న్యాయ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, విశ్రాంత జడ్జ్ చంద్రకుమార్, బీసీ సంఘం నాయకులు బుజ్జ కృష్ణ లు హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. న్యాయవాదులు వృత్తి రీత్యా విభిన్న రకాల ప్రజలకు భేదం లేకుండా న్యాయం కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాలు కర్ణాటక ప్రొహిబిషన్ ఆఫ్ వయోలెన్స్ అగైనెస్ట్ అడ్వకేట్స్ యాక్ట్ 2023, రాజస్థాన్ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ 2023 ల మాదిరిగానే తెలంగాణలో ఒక బలమైన రక్షణ చట్టం ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జూనియర్ అడ్వకేట్లకు15 వేల రూపాయలు స్టైఫెండ్ చెల్లించాలని, అర్హులైన వారికి కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు (క్లెయిముల పరిమితి 10 లక్షలు, కుటుంబ సభ్యులను చేర్చి) ఇప్పించాలని, ప్రాథమిక సంక్షేమ సేవలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలు చేపట్టి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ కన్వీనర్ వేముల రామకృష్ణ న్యాయవాదుల సంఘం నాయకులు తులసి రామ్ క్రిష్ శ్యాంశం సూర్య సురేష్ కుమార్ మహేంద్ర నరేష్ నవీన్ సత్యనారాయణ తదితర జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి న్యాక్ ఇంజనీర్ భూక్య ప్రకాష్‌కు ఓయూ డాక్టరేట్

### అభినందించిన జిహెచ్ఎంసి అధికారులు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి):ల జిహెచ్ఎంసి సర్కిల్ 29 లో న్యాక్ సైట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న భూక్య ప్రకాష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ను అందుకున్నారు. ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎం వి కృష్ణారావు పర్యవేక్షణలో ఎన్ ఎక్స్పరిమెంటల్ స్టడీ ఆన్ పర్ఫార్మెన్స్, స్ట్రెస్ - స్ట్రెన్ బిహేవియర్ అండ్ మైక్రో స్ట్రక్చరల్ క్యారెక్టరిస్టిక్స్ ఆఫ్ ఫైబర్ రైన్ ఫోర్స్డ్ జియో పాలిమర్ కాంక్రీట్ అనే అంశంపై తన పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ప్రకాష్ కు ఓయూ డాక్టర్ పట్టాను అందించింది. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం టౌన్ కు చెందిన భూక్య ప్రకాష్ బీటెక్ వరకు ఖమ్మంలో, ఎంటెక్ హైదరాబాదులోని మల్లారెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ 29లో టౌన్ ప్లానింగ్ విభాగంలో న్యాక్ సైట్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు. ఓయూ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ప్రకాష్ ను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ రవి కిరణ్, చీఫ్ సిటీ టౌన్ ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ పావని, సిపి శ్రీనివాస్ లతో పాటు పలువురు సిబ్బంది అభినందించారు. ఈ డాక్టరేట్ను తన తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు ప్రకాష్ తెలిపారు.



## ఘనంగా చార్మినార్ వద్ద బతుకమ్మ సంబురాలు

### శిల్పారెడ్డికి అభినందనలు తెలిపిన బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్

హైద్రాబాద్ (వాయిస్ టుడే):భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ఆ పార్టీ సీనియర్ నాయకులు, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు మల్క ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉప్పల్ లోని శిల్పారెడ్డి నివాసానికి నాచారం భాజపా, మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో చేరుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతికగా నిలిచే పూల పండుగ బతుకమ్మను జాతీయ పండుగగా గుర్తించేలా కృషి చేయాలని ఆమెకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం పట్ల శిల్పారెడ్డి సంతోషం వ్యక్తం చేసినట్లు ప్రకాష్ వెల్లడించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ బీజేపీ నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, నవీన్ కుమార్, అనిత రెడ్డి, దయానంద గౌడ్ ,పాదం వెంకటేష్, అభిషేక్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, , వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ గౌడ్, సాయి గౌడ్, ఆనంద్ గుప్తా, రాజిరెడ్డి,మాధవి, సబితా, వరలక్ష్మి, హరినాథ్ రెడ్డి, జ్యోతి రెడ్డి, వర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యనగర్లో కాత్యాయినీ రూపంలో దర్శనం ఇచ్చిన దుర్గామాత



నాచారం (వాయిస్ టుడే): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు తార్నాక, లాలాపేట, శాంతినగర్, మాణికేశ్వర్నగర్ ప్రాంతాల్లో కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఆర్యనగర్ లోని ఓం శ్రీ విజయగణపతి టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత గురువారం కాత్యాయిని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా లాలాపేటకు చెందిన శ్రీకిషన్ శర్మ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, భవాని మాత మాలధారులు తదితరులున్నారు.

## అవయవ దానంతో ఆరుగురి జీవితాల్లో వెలుగులు



నిమ్స్: జీవన్మృతుడైన ప్రైవేటు ఉద్యోగి.. అవయవ దానంతో ఆరుగురి జీవితాల్లో వెలుగయ్యారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నపూర్‌కు చెందిన రాజేశ్ కుమార్ చిలువేరి(37) ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. ఆయన ఈనెల 20న ద్విచక్ర వాహనంపై వెళ్తూ మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. చికిత్సలు అందించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ (జీవన్మృతుడు) అయినట్లు నిర్ధారించారు. జీవన్‌దాన్ వైద్య బృందం ఆయన భార్య స్వప్న, కుటుంబ సభ్యులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. వారు అంగీకరించడంతో కాలేయం, రెండు కిడ్నీలు, ఊపిరితిత్తులు - 1 సేకరించి అవయవాలు దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలోని రోగులకు అమర్చారు. రెండు కంటి కార్నియాలను సేకరించి చూపులేని వారికి అమర్చినట్లు జీవన్‌దాన్ నోడల్ అధికారి ప్రొ.శ్రీభూషణ్‌రాజు పేర్కొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

గురువారం ఉప్పల్ డివిజన్ లో అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ డివిజన్లోని రమణపురం లో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు. దేవి నవ రాత్రుల సందర్భంగా రామంతాపూర్ శ్రీరామనపురంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి లు ఉన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెడును అంతరించి ఆ మహాశక్తి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



## స్నేహ చికెన్ షాప్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గం, తెల్లపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో నూతనంగా ప్రారంభమైన స్నేహ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు, %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ దుకాణ యజమానిని అభినందిస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని, ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పటాన్చెరు సీనియర్ నాయకులు తులసిదాస్ తదితరులు పాల్గొన్నారు. కొత్త వ్యాపారారంభానికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, విజయవంతమైన భవిష్యత్తు కోసం ఆకాంక్షిస్తున్నాము అని ప్రిథ్వీరాజ్ అన్నారు.



## ఎస్‌పిఆర్‌హిల్స్ మైదానంలో బతుకమ్మ ఉత్సవాలు

### నిర్వహించిన కంజర్ల విజయలక్ష్మి

జూబ్లీహిల్స్ 25 సెప్టెంబర్ (వాయిస్ టుడే): ప్రతిరోజు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి రోజుకు ఒక తీరు నైవేద్యములు సమర్పించి మహిళలంతా ఎంతో ఉత్సహాంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆటలు ఆడడం వారి మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ మహిళా లీడర్ కంచర్ల విజయలక్ష్మి అన్నారు.. ముఖ్య అతిథిగా విచ్చేసిన సనత్ నగర్ కాన్టెస్టెంట్ ఎమ్మెల్యే కోటా నిలిమ.. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గురువారం ఐదవరోజు అట్ల బతుకమ్మ ను పురస్కరించుకొని రహేమాత్ నగర్ ఎస్పిఆర్ హిల్స్ మైదానంలో కే.విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలకి పట్టు చీరలు తమ చేతుల మీదగా అందించారు.. మహిళలు పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**చీపురు పట్టి మానేరు డ్యామ్ పరిసరాలు శుభ్రం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే):స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగరంలోని లోయర్ మానేరు డ్యాం సమీపంలో " ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో పరిశుభ్రత కార్యక్రమాన్ని ( శ్రమదానం) మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో బాగంగా అన్ని మున్సిపాలిటీ , గ్రామాల్లో ప్రతి ఒక్కరు" ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో కార్యక్రమంలో భాగంగా మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం కావాలి.అప్పుడే విజయవంతం అవుతాయి.వివిధ విభాగాల అధికారులు పోలీస్, ఫారెస్ట్, పరిశుద్ధ సిబ్బంది అందరూ కలిసి లోయర్ మానేరు డ్యామ్ దగ్గర ఈ కార్యక్రమం చేపట్టాం.ఇది ఒకరోజు జరిగే కార్యక్రమం కాదు. ఇది నిరంతర ప్రక్రియ. హైదరాబాద్ లో ఒక విద్యార్థి ప్రతి ఆదివారం రెండు గంటలు లేక్స్ క్లీన్ చేస్తున్నారు.ఇలా అందరూ అలవర్చుకోవాలి.కాలుష్యాన్ని తగ్గించడానికి మనం పర్యావరణాన్ని కాపాడుకోవాలి.మనం తిన్న తర్వాత వచ్చే కవర్లు ప్లాస్టిక్ తదితర వాటిని రోడ్ల పై వేయరాదు.తడి పొడి చెత్తగా వేటు వేరుగా ఏర్పాటు చేయాలి. పర్యావరణాన్ని కాపాడుకుంటూనే మనం ఆరోగ్యం ఉంటాం...భవిషత్ తరాలకు ఆరోగ్య సమాజాన్ని అందిస్తాం.దేశ రాజధానిలో కాలుష్యంతో ఉండే పరిస్థితి లేదు.తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి పెద్ద ఎత్తున మొక్కలు పెంచే కార్యక్రమం చేస్తున్నాం.ఇవీ పాలసీ తీసుకొచ్చాం. ప్రజలంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లుతున్నారు. కరీంనగర్ జిల్లా అధికారులు తీసుకున్న ప్రతిజ్ఞ నిర్ణయం ప్రకారం జీవితంలో మనం కూడా ఇది ఒక అంతర్భాగం ఉండాలి పర్యావరణాన్ని కాపాడుకోవాలి. కరీంనగర్ లో ఎల్ఎండి డామ్ ఉంది.పక్కన ఎలగందుల కిలా ఉంది. ఇక్కడ అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి.మీ అందరి భాగస్వామ్యం ఉండాలని ప్రభుత్వం పక్షాన కోరుతున్న అన్నారు.సమాజ సేవ పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి.ప్రతి ఒక్కరు మీ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.ప్రతి కాలనిలో స్వచ్ఛత కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వెలిచాల రాజేందర్ రావు, అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

వేములవాడ, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు. చందుర్తి మండల కేంద్రం, కట్టలింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో పోలిశెట్టి లక్ష్మీ, కట్టలింగంపేటలో పల్లికొండ మౌనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

**జిల్లా వైద్యాధికారి వెంకటరమణ**



కరీంనగర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ఆయన అధ్యక్షతన డిస్ట్రిక్ట్ అడ్వైజరి కమీటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో లింగ నిర్ధారణ నిషేద చట్టం అమలు తీరును సమీక్షించడం జరిగింది.ఈ చట్ట ప్రకారం స్కానింగ్ సెంటర్లు, గర్భంలోని పిండం ఆడ లేదా మగ శిశువు అని గర్భిణీకి కాని,వారి యొక్క కుటుంబ సభ్యులకు తెలియపరచడం ఈ చట్ట రీత్యా నేరం.ఎవరైనా ఈ చట్టాన్ని అతిక్రమించిన యెడల చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడును. ఎవరైనా ఈ చర్యలకు పాల్పడుతున్న వారి యొక్క సమాచారాన్ని, నేరుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కరీంనగర్ కార్యాలయంలో తెలియజేయాలని,తెలియజేసిన వారి యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచబడుతుందని మరియు జిల్లాలో గల అనుమతి పొందిన స్కాన్నింగ్ సెంటర్లును క్రమబద్ధంగా తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డాక్టర్ వెంకటరమణ తెలిపారు.లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని,పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ సనా జవేరియా, పి.ఓ.డి.టి.టి.,డా. ఉమాశ్రీ,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు ,డెమో రాజగోపాల్,అడ్వైజరీ కమిటీ సభ్యులు మరియు సయ్యద్ సాబీర్, రమేశ్ పాల్గొన్నారు.

# రూ. 4.29 కోట్ల వ్యయంతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి

**ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ ప్రారంభం**

**వంగరలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ**

**హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తాం**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని 4.29 కోట్ల రూపాయల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు.

బాసర ఐఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాలవల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు. వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగా వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కుడా సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**28న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు**

**హాజరుకానున్న మాజీ మహిళ మంత్రి, మాజీ స్పీకర్, మహిళా నాయకులు**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

హనుమకొండ, వాయిస్ టుడే: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వినయ్ భాస్కర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకులతో గురువారం వినయ్ భాస్కర్ సమావేశం అయ్యారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలను హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ లోని కార్యాలయంలో ఈ నెల 28న నిర్వహించనున్నట్లు వినయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆస్తిత్వానికి చిహ్నం అని అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించినట్లు వినయ్ భాస్కర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఆడపడుచులు ఎంతో గౌరవ మర్యాదలతో బతుకమ్మ పండుగ నిర్వహించుకునే వారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులకు బతుకమ్మ కానుకలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ కానుకలు, ముస్లింలకు రంజాన్ బక్రీద్ కానుకలు, క్రిస్టియన్లకు క్రిస్మస్ సందర్భంగా కానుకలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగే బతుకమ్మ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న గులాబీ శ్రేణులు మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలిరావాలని కోరారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు విశిష్ట అతిథులుగా మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ గొంగడి సునీత, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమా హాజరవుతారని వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, ముఖ్య మహిళా నాయకురాల్లు డా.హరిరామదేవి, జ్యోతి యాదవ్, డివిజన్ల మహిళా విభాగం అధ్యక్షులు విజయ, లత, సరస్వతి, మణి, హైమావతి, పూర్ణిమ, శ్వేత, అంజలీదేవి, శ్రీలత, విజయలక్ష్మి, అరుంధతి, స్నేహలత, రమ, పావని, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ

**100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ దిశలో ముందు కొనసాగుతుంది.**

**ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి.**



తిమ్మాపూర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే)బీపరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు.తిమ్మాపూర్ ఖండ పర్లపల్లిలో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర,సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి, దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్లగా పనిచేస్తుందన్నారు.దేశంలో ఏ ప్రకృతి విపత్తులు.అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు.ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు.అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం,సామాజిక సమరత, స్వదేశీ,పౌర నియమాలు/బాధ్యతలు అనే అంశాలతో ముందు కొనసాగు తుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజిబి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయండి దేశాభివృద్ధికి పాటుపడండి

**ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**

**స్వరాజ్ ట్రాక్టర్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి**

**జీఎస్టీ సంస్కరణలతో ఒక్కో ట్రాక్టర్ పై రూ.40 నుండి 80 వేలదాకా ఆదా అవుతోందని రైతుల సంతోషం**

**జీఎస్టీతో సేల్స్ బాగా పెరిగాయంటున్న డీలర్స్ అసోసియేషన్**



కరీంనగర్,సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): స్వదేశీ వస్తువులనే వాడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మన దేశంలో తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా స్థానిక కంపెనీలు,చిన్నతరహా వ్యాపారాలు బలపడతాయని, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, డబ్బు దేశంలోనే చలామణి అవుతుందని పేర్కొన్నారు. స్వయం సమృద్ధి చెందిన దేశంగా (ఆత్మ నిర్భర భారత్) అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు.జీఎస్టీ సంస్కరణల ఫలితంగా 'స్వరాజ్ సంస్థ' ట్రాక్టర్ ధర రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు తగ్గిన నేపథ్యంలో పలువురు రైతులు వాటిని కొనుగోలు చేశారు.స్వరాజ్ ట్రాక్టర్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఆయా ట్రాక్టర్లను కేంద్ర మంత్రి చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ ఆయా రైతులతో, డీలర్స్ తో మాట్లాడి ఒక్కో ట్రాక్టర్ పై ఎంత ధర తగ్గిందని ఆరా తీశారు. జీఎస్టీ సంస్కరణలవల్ల తాను కొన్న ట్రాక్టర్ ధర రూ.10 లక్షల 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 9లక్షల 80 వేలకే వచ్చిందని తద్వారా రూ.70 వేలు ఆదా అయ్యాయని మక్కపల్లికి చెందిన రైతు అఖిల్ చెప్పారు. మానకొండూరు మండలం లింగాపూర్ కు చెందిన అనిల్ కుమార్ అనే రైతు మాట్లాడుతూ జీఎస్టీ వల్ల తనకు రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. నుస్తులాపూర్ కు చెందిన వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ కొనడంవల్ల రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. స్వరాజ్ ట్రాక్టర్ డీలర్ వెంకట్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో స్వరాజ్ కు చెందిన వివిధ రకాల ట్రాక్టర్లు ఒక్కో దానిపై సగటున రూ.40 నుండి రూ.80 వేలదాకా తగ్గింపు జరిగిందన్నారు.తద్వారా ట్రాక్టర్స్ సేల్స్ బాగా పెరిగాయని, రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా వారంతా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జీఎస్టీవల్ల కలుగుతున్న ప్రయోజనాలను మీ చుట్టుపక్కలనున్న వారందరికీ వివరించాలని వారిని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆదివాసి శిక్షణ శిబిరాలు ప్రారంభం

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ఆదివాసి శిక్షణ ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్




కరీంనగర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే):కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో రాష్ట్ర ఆదివాసి కార్పొరేషన్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళన శిక్షణ కార్యక్రమాలను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర గిరిజన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూకరీంనగర్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 3 రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులు ప్రారంభించుకున్నందుకు స్వాగతం. ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి బలహీన వర్గాలకు సంబంధించిన అంశాలు కాంగ్రెస్ చర్చించాలి.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఛాంపియన్.కాంగ్రెస్ పార్టీ లో మాత్రమే సామాజిక న్యాయం జరుగుతుంది.మన నాయకులు జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ నిర్ణయం తీసుకున్న సంబంధించిన అంశాలు లేకుండా నిర్ణయాలు ఉండకపోయేది.ఈ శిక్షణ ద్వారా భవిష్యత్ మార్గ నిర్దేశం చేసుకోవాలి. ప్రజాస్వామ్యంలో మనం ఏం సాధించాం.ఎంతవరకు అభివృద్ధి చెందాం అనేది నిర్ణయించుకోవాలి. బెల్లయ నాయక్ ఉద్యమము, నిర్మాణం,భావజాల వ్యాప్తి, సంఘంలో సంస్కరణలు సమాజానికి న్యాయం జరపాలని పోరాడుతూ గిరిజన నాయకుడుగా ఎదిగారు.పార్టీలో తెలంగాణ గిరిజనులకు న్యాయం జరగాలి ఎక్కువ అవకాశాలు జరగాలని ఆయన కృషి చేస్తున్నారు.ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం వద్ద పేదలకు పంచడానికి భూములు, డబ్బులు ఉండేవి. కానీ ఇప్పుడు ప్రభుత్వం అందించేది విద్య మాత్రమే. విద్య రేపటి భవిష్యత్ సమాజానికి పునాదులు వేస్తుంది అని తెలిపారు. గిరిజన శిక్షణ కార్యక్రమంలో కూడా ఈ విద్యా అంశాన్ని ప్రధానంగా చర్చించాలి.చదువుకుంటేనే ఆ సమాజం ఆ కుటుంబం బాగుపడుతుంది.మన గిరిజన కుటుంబాలు చదువుకుంటే ఆ ఇంటికి దీపం వెలుగుతుంది అని అన్నారు.ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నాడు ఈ దేశంలో ఆదివాసీలకు గిరిజనులకు బలహీన వర్గాలకు అండగా ఉన్నది ఇందిరాగాంధీ, నాటి నుండి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క గిరిజనులకు అండగా ఉన్నారు.పోరాట యోధులు ఆదివాసుల అభివృద్ధి కోసం వారి జీవితంలో వెలుగులు నింపడం కోసం నిర్వహించే ఈ శిక్షణ శిబిరాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు హాజరవుతారు .ఈ శాఖ మంత్రిగా మీరు ఏ సూచనలు చేసినా మీరు చెప్పిన అభిప్రాయాలను తీసుకొని 33 జిల్లాలకు సంబంధించిన ఆదివాసీలు సమస్యలపై ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా మీకందరికీ మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేసుకుంటాము. మొదటిసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజర్ కమిటీ బోర్డు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ రాష్ట్రంలో గిరిజనులను ఏ విధంగా అభివృద్ధి చేయాలి వారిని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనేది చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.దానికి సంబంధించిన బాధ్యత ముఖ్యమంత్రి నా మీద పెట్టినారు,గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పాలనలో ఆదివాసీలను పట్టించుకోలేదు, మన రాష్ట్ర ప్రభుత్వం సుమారు 740 కోట్ల రూపాయలతో ఆదివాసీలు నివసించే ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పినకు నిధులు వెచ్చించడం జరిగింది.వెనుకబడిన తండాలు గ్రామాలలో సరైన రోడ్లు బ్రిడ్జి నిర్మాణాలు ఏర్పాటు చేసే బాధ్యత నాది అని హామీ ఇస్తున్నాను అన్నారు. గత ప్రభుత్వంలో ట్రైబల్ కమిషన్ కమిటీ వేయలేదు,మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడ్వైజర్ కమిటీ లో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఉంటారు, కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా గిరిజనుల అభివృద్ధికి ఎంతగానో కట్టుబడి ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలోసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టి సెల్ సమన్వయకర్త కోట్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు,జిల్లా కాంగ్రెస్ ఆదివాసి సెల్ చైర్మన్ బానోతు శ్రవణ్ నాయక్, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పాల్గొన్నారు.

## శాతవాహనలో ఎస్టీ బాలుర, బాలికల వసతి గృహాల శంకుస్థాపన



కరీంనగర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే):శాతవాహన విశ్వవిద్యాలయం బాలికల హాస్టల్ ప్రాంగణంలో ఆదివాసి బిడ్డల కొరకు బాలుర,బాలికల (ఎస్టీ) హాస్టల్స్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వసతి గృహాలను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన హాస్టల్ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కావాలని రాష్ట్రం తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల కొరకు ఆదివాసి, గిరిజన బిడ్డల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు,మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని దానిలో భాగంగా 20 కోట్ల విలువైన రెండు హాస్టల్ భవనాలను చెరొక పదికోట్లతో నిర్మించడానికి ఆర్థిక సహాయం చేసిందని దీనితో విశ్వవిద్యాలయాలలో ఆదివాసీ, గిరిజన బిడ్డలకు హాస్టల్ సౌకర్యాలు సమకూరుతాయని ఉన్నత విద్యను నేర్చుకోవడం కొరకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన నాయకత్వంలో ఎన్నో మంచి మార్పులు వచ్చాయని దాన్లో భాగంగా హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్ లో ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం, ఫార్మసీ కోర్సులు తీసుకురావడం చాలా అభినందదాయకమని అన్నారు.ఈ జిల్లాకు విద్య, వైద్య సౌకర్యాలకై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి కరమైన పనులు జరిగాయని ప్రజల ఆకాంక్ష కోసము విద్య సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగిపోవటానికి రాష్ట్ర ఖజానాలో సరిపోయే డబ్బులు లేనప్పటికీ మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.అంతేకాకుండా విశ్వవిద్యాలయము కూడా యుజిసి గ్రేడింగ్, నాక్,ఏఐసిటిఈ మార్గదర్శకాలను అనుసరించి నాణ్యమైన విద్యను అందించడానికి అధ్యాపకులు కష్టపడాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడాలని కోరుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారము విద్యను ముందుకు తీసుకెళ్లాలని గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లల్ని విశ్వవిద్యాలయాలకు పంపుతున్నారని వారి ఆశలను సజీవంగా నిలిపి దేశ విదేశాలలో శాతవాహన పేరు విద్యా ప్రమాణాలు విషయంలో ప్రథమంగా నిలిచేందుకు ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, యునివర్సిటీ వైస్ ఛాన్సిలర్,సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, అధికారులు పాల్గొన్నారు




## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పట్టణ శాఖ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా, భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటూ శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ మరణ అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతదేశానికి బిజెపి సేవలందించేందుకు పునాదులు వేశారని గుర్తు చేస్తూ, అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పిన్నింటి హనుమాడ్లు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పండిట్ గా తను చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. రేగుల రాజ్ కుమార్ మాట్లాడుతూ వారి పుట్టుక దేశానికి గర్వ కారణమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, సగ్గు రాహుల్, కిరణ్, బిల్లా కృష్ణ, మంత్రి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వేములవాడ, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే) వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. అద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగు రంగుల పూలను సేకరించి, పూలతో బతుకమ్మను పేర్చి, భక్తి శ్రద్ధలతో ఆడుతూ తమ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శరత్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఇలాంటి వేడుకలు సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయిన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్.ప్రిన్సిపాల్ శరీత్ కుమార్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది. మరియలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.




## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): హుజురాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాడి హుజురాబాద్ నియోజకవర్గానికి 30 కోట్లు తెప్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో గురువారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం కోసం అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిలుస్తున్నాడని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం 1000 కోట్లు ఇవ్వాలంటూ గతంలోనే అసెంబ్లీలో హుజురాబాద్ ప్రజల తరఫున తన గొంతు వినిపించిన నాయకుడని అన్నారు. హుజురాబాద్ ప్రజల క్షేమం కోసం నిత్యం కష్టపడతారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుండి ఆ సమస్య పరిష్కరించే గొప్ప నాయకుడు అని అన్నారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తేవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొప్ప మానవతావాది దీన్ దయాళ్ అంత్యోదయ సిద్ధాంతకర్త

### పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి

కరీంనగర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే): కొందరు మరణించే వరకు జీవిస్తారు.కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. నవజ్యోల భారత మహానాయకుడు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి. గొప్ప రచయిత.పాత్రికేయుడు. రాజనీతిజుడు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు అని శ్లాఘించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు.అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ ప్రకటన విడుదల విడుదల చేశారు."ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ.అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి"అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణ రెడ్డి, బాస సత్యనారాయణ,మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్ పాల్గొన్నారు.



## ఘనంగా శరన్నవరాత్రోత్సవాలు

కరీంనగర్, సెప్టెంబర్ 25(వాయిస్ టుడే):శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా విద్యానగర్ విజయదుర్గ కాలనీలో లింగార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నమనేని నిహారిక ప్రకాశ్ రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పండుగ పూట పస్తులుంచుతున్నారు

### రేషన్ కమిషన్ ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట వాపోయిన రేషన్ డీలర్ సంఘం నేతలు

### రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరిన బండి సంజయ్

### రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికి క్రుషి చేస్తానన్న కేంద్ర మంత్రి



కరీంనగర్,సెప్టెంబర్ 25(వాయిస్ టుడే):తమకు రేషన్ కమిషన్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని, తద్వారా పండుగ పూట కూడా పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేషన్ డీలర్ల సంఘం నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట వాపోయారు. కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను వివరిస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు.డీలర్లకు కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదని,ఇంకా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. సాధ్యమైనంతవరకు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆ సంఘ ప్రతినిధులకు బండి సంజయ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.రేషన్ డీలర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు.పండుగ పూట రేషన్ డీలర్లను ఎందుకు గోసపెడుతున్నారని,కమిషన్ డబ్బులు ఇవ్వకుండా వారిని పస్తులు ఉంచడం సరికాదన్నారు.రేషన్ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలు పంపకపోయినా కేంద్ర ప్రభుత్వం అడ్వాన్సుగా 2025-26 సంవత్సరానికి గానూ మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.11.70 కోట్లు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ నెల 17న జరిగిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ అంశం ప్రస్తావనకు వచ్చిందని,అప్పుడు మ్యాచింగ్ గ్రాంట్ కు ఒప్పుకొని ఇప్పుడు కేంద్రంపై ఎందుకు నెపం పెట్టడం సరికాదని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ అందించాలని,రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని, వెంటనే డీలర్లకు కమిషన్ డబ్బులు ఇవ్వాలని కోరారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 26 సెప్టెంబరు 2025

## నియోజకవర్గానికి నిధుల వర్షం

**ప్రణవ్ కృషితో 30 కోట్లు మంజూరు**

**– యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**



జమ్మికుంట సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి 30 కోట్లు మంజూరు అయిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు కృషి, పట్టుదల ఫలితంగా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం హుజురాబాద్ పట్టణానికి రూ.15 కోట్లు, జమ్మికుంట పట్టణానికి రూ.15 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల యొక్క కష్టాలను చవిచూసిన వ్యక్తిగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, హుజురాబాద్ అభివృద్దె తన ధ్యేయమని పదేపదే స్పష్టం చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం గ్రామాల నుండి పట్టణాల దాకా ఉన్న మౌలిక వసతుల లోపాలను అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి సమస్యలను వారికి వివరించడం జరిగిందనీ, ఈ నిధుల మంజూరుతో హుజురాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీలలో నిలిచిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు వంటి కొన్ని మౌలిక సదుపాయాల పనులు వేగవంతం కానున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డుకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రణవ్ బాబు ధ్యేయమని తెలిపారు. అదే విధంగా, భవిష్యత్తులో కూడా మరింత ఎక్కువ నిధులు సమకూర్చడానికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా, ప్రజా సంక్షేమం కోసం హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఎనలేని కృషి చేస్తున్నటువంటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు మరియు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ం

## దేశాభివృద్ధిలో పోస్టల్ ఉద్యోగుల పాత్ర కీలకం

**పోస్టల్ ఉద్యోగులకు కూడా 78 రోజుల దసరా బోనస్ ప్రకటించాలి**



హుజురాబాద్ సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): దేశ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే విజయదశమి పర్వదినం సమీపిస్తున్న తరుణంలో దేశంలోని 1,64,999 గ్రామీణ మరియు పట్టణ తపాలా కార్యాలయాల్లో పనిచేస్తున్న దాదాపు 4,57,997 మంది తపాలా ఉద్యోగులు తపాలా శాఖ ప్రకటించే ఉత్పదిత ఆధారిత బోనస్ (పి ఎల్ బి ) దసరా పండగకు చెల్లించే బోనస్ కోసం ఎదురు చూస్తున్నారని, కేంద్రం ,రాష్ట్రం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ, క్షేత్ర స్థాయిలో విజయవంతంగా అమలు చేస్తూ, బ్యాంకింగ్ రంగంలో సైతం గ్రామీణ ప్రాంత ప్రజలకు నిర్వీరామ ఆర్థిక సేవలు అందిచడంలో పోస్టల్ ఉద్యోగులు ముందున్నారని , దేశాభివృద్ధిలో తపాలా శాఖ కీలక పాత్రవహిస్తున్నదని తెలుపుతూ, నిన్న రైల్వే ఉద్యోగులకు కేంద్రం ప్రకటించిన విధంగానే 78 రోజుల బోనస్ ను తపాలా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి వెంటనే చెల్లించాలని, కేంద్ర ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇప్పటి వరకు కేంద్రం డి ఏ, డి ఆర్ ప్రకటించక పోవడం శోచనీయమని అసంతృప్తిని వ్యక్తపరుస్తూ ప్రభుత్వం వెంటనే డి ఏ, డి ఆర్ ప్రకటించి జూలై మాసం నుండి కేంద్ర ఉద్యోగులకు, పెన్షనర్లకు బకాయిలను చెల్లించాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షులు ఊకంటి మహేందర్ డిమాండ్ చేయడం జరిగింది.



## సిరిసిల్ల కాంగ్రెస్ నేత ప్రశాంత్ గౌడ్ ఓదార్యం

**పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు అందజేత**

వాయిస్ టుడే (సెప్టెంబర్ 25) రాజన్న సిరిసిల్ల జిల్లా. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బతుకమ్మ , దసరా పండుగ సందర్భంగా సర్ధాపూర్ పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, తన స్వంత ఖర్చులతో మున్సిపల్ కార్మికులకు చీరలు,దుస్తులు పంపిణీ చేశారు.కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది కార్యక్రమంలో పలువురు నేతలు. జతనం,యాదయ్య ,మట్టి రాములు, మేకల కనకయ్య, రాజనర్సు, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## 45 సం" అలుపెరుగని పోరాటం చేసిన కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కడారి సత్యనారాయణ

**చత్తీస్ గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబుజ్గడ్ అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్**

వాయిస్ టుడే (సెప్టెంబర్ 25 ) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామానికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కోస అలియాస్ కడారి సత్యనారాయణ రెడ్డి గారి మృతదేహాన్ని ఆయన గ్రామంలో సందర్శించి భౌతిక కాయానికి తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించరు. బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికులకు అండగా, ఆదివాసుల తెగల అభ్యున్నతికి పేత్తందారీ వ్యవస్థ పైన పోరాటం కోసం కన్నవారిని ఉన్న ఊరిని విడిచిపెట్టి గత నలభై ఐదు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడిగా కామ్రేడ్ కోస మృతి తీరని లోటు గత రెండు సంవత్సరాల నుండి ఆపరేషన్ కగారి పేరుతో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంచే చేను మేస్తున్న తీరుగా ప్రవర్తిస్తుంది.

దేశానికి ముప్పు గా ఉన్న టెర్రరిస్టులను విడిచి పెట్టీ దేశ పౌరులైన వారిని పేదలకు అండగా ఉన్న వారిని, కార్పొరేట్ విదానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిని హతమార్చడం బాధాకరం. అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ అన్నారు.నివాళులు అర్పించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరల్ల నరసింగం, డైరెక్టర్లు కళ్లేపల్లి తిరుపతి రెడ్డి,ఆరేపల్లి బాలు, నాయకులు లింగాల భూపతి, భైరనేని రాము, మునిగిల రాజు, సుద్దాల శ్రీనివాసు, చెన్నమనేని ప్రశాంత్, కడారి సునీల్ రెడ్డి, మిరల శ్రీనివాస్ వేల్పుల సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్‌తోనే హుజూరాబాద్ అభివృద్ధి సాధ్యం






**– పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి.**

**– నిధులు మంజూరు చేపించిన ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపి,పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.**

**– హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్లు కేటాయింపు.**

**– హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా,జమ్మికుంట గాంధీ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**

జమ్మికుంట సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని,అందులో భాగంగా హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో, జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీలను తీర్చిదిద్దుతున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ విధానమని,ఉప ఎన్నిక తర్వాత నిధులు మంజూరు కానీ హుజూరాబాద్ కు ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమని,3ఏళ్లు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని,అంతలా నిధులు తీసుకొచ్చే విషయం ఉంటే ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ ద్వారాఎన్నికల సమయంలో నియోజకవర్గానికి తీసుకొస్తా అన్న వెయ్యి కోట్లు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్ళు,బ్లాక్ కాంగ్రెస్, యూత్, యువజన కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు, బీసీ,ఎస్సీ సెల్,సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి"వేడుకలు

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి**

వాయిస్ టుడే (సెప్టెంబర్ 25) రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి. "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి"సందర్భంగా చిత్రపటానికి పూలతో ఘన నివాళులు అర్పించారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం. విద్యార్థిగా ఉన్నప్పుడు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (%=ూా%) లో చేరారు. విశేష సేవలు అందించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించారు. గొప్ప మహానుభావుడు అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ ,రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి ,ఆఫీస్ సెక్రటరీ బాగన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్ జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,సక్రియ కార్యకర్త రేగుల సంతోష్ బాబు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

క్యాతనపల్లి, సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే): జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే) భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు ధన్ సింగ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరు ముళ్ళ పోషం పూలమాల వేసి నివాళులర్పించారు. ,ఏకాత్మత మానవతావాదాన్ని ప్రతిపాదించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు . దీన్ దయాళ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంగారి వేణు, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి ,బూత్ అధ్యక్షులు చంద్రమౌళి, బూర్ల కేదారి, అరిగెలా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చందుర్తిలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

వాయిస్ టుడే (సెప్టెంబర్ 25 )రాజన్న సిరిసిల్ల జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. చందుర్తి మండల కేంద్రం కట్ట లింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పొన్నం సత్తయ్య స చారిటబుల్ ట్రస్ట్ తరపునమహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు పంపిణీ

**ప్లాస్టిక్ వాడకం నిషేధించి స్టీల్ వస్తువులను మాత్రమే ఉపయోగించుకోవాలి: పొన్నంసతీమణి మంజుల**




వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 26 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు అన్ని వార్డులలో స్వర్గీయ పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున హుస్నాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చాలని ఉద్దేశంతో తన తండ్రి పేరు మీద నియోజకవర్గంలోని అన్ని మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసి శుభకార్యాలలో వాటిని ఉపయోగించుకునే విధంగా చూడాలని అధికారులను కోరడం జరిగింది ఈ రోజున పట్టణంలో అన్ని వార్డులలో పొన్నం సతీమణి మంజుల మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు స్టీల్ వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉన్న మంజుల మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది భూమిలో కరిగిపోవడానికి దాదాపు 200 సంవత్సరాల సమయం పడుతుందని అంతేకాకుండా ప్లాస్టిక్ వలన అనేక రోగాలు వస్తాయని ప్రజలు ప్లాస్టిక్ వస్తువులలో ఆహారం తినడం వల్ల రోగాలు వస్తాయని కాబట్టి ప్లాస్టిక్ నిర్మూలించాలనిఅంతేకాకుండా శుభకార్యాలలో స్టీల్ సామాగ్రిని వాడే విధంగా చూడాలని అందుకే స్వర్గీయ పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీల్ సామాగ్రిని అందజేస్తున్నామని ఈ స్టిల్ సామాగ్రి మహిళా సంఘాల ద్వారా అందుబాటులో ఉంటుందని ప్రజలు వారి ఇంటిలో ఏ చిన్న ఫంక్షన్ అయినా ఏ శుభకార్యమైన ఈ యొక్క వస్తువులను వాడుకోవచ్చని తెలియజేశారు భవిష్యత్తులో ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ తీర్చిదిద్దడమే మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యమని తెలియజేశారు ఇకపై హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎవరు కూడా ప్లాస్టిక్ సామాగ్రిని వాడకూడదని హుస్నాబాద్ లో ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోపురపాలక సంఘం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజల చైతన్యవంతులు కావాలని ప్లాస్టిక్ నిర్మూలించి స్టీలు వస్తువులను వాడడం ద్వారా ప్రజలు ఆరోగ్యంతో ఉంటారని తెలియడం జరిగింది.

## మద్యం షాపుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు

**జిల్లాలో మొత్తం 48 దుకాణాలు**

**గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



వాయిస్ టుడే,(రాజన్న సిరిసిల్ల జిల్లా )సెప్టెంబర్ -25 రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రాను తీశారు.

ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు 14, 28, 34, 40, 43

గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు 02,15,17,18, 33,36,38,46,48

రేపటి నుంచి.. ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.